ఆంధ్రభూమి వివిధ వ్యాసావళి

ఆదివారం, 16-5-1976

ఏది న్యాయం

— రాజీవ

రాధమ్మ స్కూలుకి వెళ్ళగానే ఒక్కొ టీచరుని అమాంతం కౌగలించుకుని ఎలా ఏడవాలో యింటో ఎంత రిహార్సలు చేసుకున్నా పరీక్ష తప్పిన విద్యార్థి అయింది. అయినా ముఖం క్రిందవేసుకుని కొంగుతో కనబడకుండా కప్పుకుని వెక్కిళ్ళు పెట్టింది. టీచరంతా సానుభూతి చూపెట్టారు. రాధమ్మతో బాగా స్నేహం ఉన్న టీచరైయితే. "పోనిద్దూ ఉండి సుఖం తిందెమిటి!" అన్నారు.

పెద్దటీచరు ఆఫీసు రూముకి పిలిచి రాధమ్మ కంటే ముందునే కొంగు అడ్డుపెట్టుకుంది. ముక్కు చీదుతుంటూ ఎంతయినా రాగిపెనంత బొట్టుతో కళకళలాడుతూ ఉండేదానివి. యిలా యివ్వాళ రేపు బొట్టు గాజులు పువ్వులు తీసేసున్నారా ఏమిటి. పీడా పంగావి!" అని మందలింపుగా అందికూడా:

పెద్దటీచర్ మూడ్ గమనించిన రాధమ్మ

"ఒకనెల సెలవు కావాలండీ! అర్జంటే..." అంటూ బేర్ మంది. ఈ పెనిపేడుపుల ఏడివలేను. కొన్నాళ్ళయ్యేదాక సెలవు తీసుకుంటే మంచిదని మనసులో అనుకుంటూ:

"తప్పకుండా తీసుకో." అంది పెద్దటీచరు.

* * *

రాధమ్మ రాధగా బి. ఇడి చదువుతున్నప్పుడు పక్కింటి అశోకన్ రాధ ఒంటరిగా ఉందని తోడుగా ముచ్చట్లు చెప్పడానికి వచ్చేవాడు: అశోకన్ రాధ యింటికి రావడం చూసి చాలామంది వద్దామనుకున్నా మంచిమొగోల్లు రావటం మానేశారు. ఆరావడం శృతిమించి రాధమ్మకు కడుపొచ్చింది.

"వచ్చింపుటతో వచ్చింది. తీసుకోటం నా చేతకాదు పెళ్ళి చేసుకో!" అంది రాధ తనకంటే 20 ఏళ్ళు పెద్దవాడైన అశోకన్‌తో.

"చేసుకోవాలా ఏమిటి! నీ మీటాట్లు వీటోనే ఉంటా! అన్నాడు అశోకన్.

అశోకన్ ప్రొద్దుటి నుండి సాయంత్రం వరకూ టీలుపు తాళం పెట్టి తిరిగొచ్చేసి ఉద్యోగం చేయటానికి కాదని ఎవరినైతే బొప్పి పెట్టి విస్సం గడుపుతుందామా అనే అన్వేషణతో నని రాధమ్మకి. తరువాత అశోకన్ వాటాలోకి మార్చిన రెండ్రోజులకే తెలిసింది. వెంటనే తన బి.ఇడి మానుకుని ఉద్యోగ ప్రయత్నం చేసింది.

రాధమ్మకు నెలలు పెరిగాయికాని ఉద్యోగం దొరకలేదు. అక్కడి వాళ్ళంతా రాధమ్మను "నీ ఊరికిపో: వీడు నిన్ను చూడడు" అనాడు.

అదినిజమే అయినా తన కడుపులో బిడ్డకు ఆ మాసినవాడే తండ్రిమరి! "వేరే నువ్వు బయలుదేరు" అని అశోకన్‌తో తన ఊర్కు వచ్చింది. అక్కడే టీచరు పోస్టులో చేరింది. అశోకన్ రాధమ్మకు జీతం వచ్చాక పుచ్చుకుని మళ్ళీ వస్తానని పోయాడు. ఆ పోవటం. రాధమ్మ బిడ్డకు పదోనెల వచ్చాక తిరిగిగొచ్చాడు అశోకన్. 11 వ తారీఖున రాధమ్మ జీతం పుచ్చుకొని తిరిగి ఇండెక్కుతుంటే. రాధమ్మ "అర్ధ మొగుడివి నీవు యీ ఊరికి తేవటం ఎంత పొరపాటయింది!" అని నెత్తి కొట్టుకొంది - చుట్టుపక్కల ఎవరికీ వినబడకుండా:

"అశోకన్ ఆ ఒక్క రోజుకే పుట్టిన రెండో దానికి మూడేళ్ళు నిండాయి.

ఆ పిల్లలకు అయ్యేవరో తెలియని బాధకంటే. ఊళ్ళోవాళ్ళు "నీ మొగుడెడి? పిల్లలు అడిగారా!" అనే వేలాది ప్రశ్నలు చాలు గుచ్చుకునే గుండె పిండిపెట్టాయి.

ఇప్పుడు యిరుగు పొరుగు ఊరు అడుగుతుంది కాని రేపు పిల్లలుకూడా ఎన్ని యక్షప్రశ్నలు వేస్తారో అని భయపడింది.

వేరే ఊరు ట్రాన్స్‌ఫర్ చేయించుకొని నెలరోజులూ పాత ఊర్లో ఉండి "మొగుడు చావుడతని" తీవు పెట్టుకొని సామాన్లు తీసుకొని పిల్లలతో కొత్త ఊరు చేరింది రాధమ్మ.

* * *

పెద్దటీచరు కబురు చేసారంటే గుమ్మంలో నుండే "గుడ్‌మార్నింగ్" అంటూ వెళ్ళే రాధమ్మకు. పెద్దటీచరు సీరియస్ ముఖం చూసేసరికి జోవురించుకు పోయింది. మాట నగంలో మింగేసింది.

"కింద ఎవరి గారి ముందు విన్న అవమానం కలుగుంది. స్త్రీ జాతికే అవమానం. చిర సజీవంగా ఉండగా యీ వేషం వేస్తెం. చీ." స్త్రీ జాతి ప్రతినిధిగా ఆమె రాధమ్మ ముఖం చూడడానికే అసహ్యించుకున్నట్లు తల తిప్పింది

"మితవేది. నాకు..." రాధమ్మకు అర్ధమైనా కానట్లు గునిపింది "నీవ వ స్వయంగా డిఇఒ దగ్గరకు వెళ్ళి నేను. సక్రమంగా ఉన్నానని చెబుతున్నాడు." గట్టిగా అరిచింది పెద్దటీచరు.

రాధమ్మ ఆఫీసు గదినుండి బయటకు వచ్చింది క్లాసురూముకి వెళ్ళా బుర్రాలేక పోయింది. సెలవు చీటి పెట్టి యింటికెళ్ళింది.

* * *

మూడ్రోజుల క్రితం అశోకన్ రావడం. తను "యిన్నేళ్ళు ఎక్కడ దాకున్నాడే తెలియక పిల్లల కోసం. సమాజంకోసం యిలా అయ్యాననడం. అతను పెసలివ్వ వెళతానంటే తన దగ్గర లేకపోవడం. అయితే హైలెవెల్‌కి పోతా. అల్లరిపాలవుతావు. అని బెదిరించడం గుర్తొచ్చింది.

అలా అని అతను వెళ్ళినా రాధమ్మ తన పరిస్థితి ఆలోచించి అర్థం చేసుకుంటాడని ఆశపడింది. ఎటుతిరిగి మోసపోయింది. ఓడిపోయింది. బ్రతుకంతా చిగురులోనే వాడిపోయి వృధా చేసుకుంది తను: కనీసం అతని పిల్లలైనా. వీరి భవిష్యత్తుకోసం తను చేసిన యీ పనికి మెచ్చుకోక పోయినా మౌనంగా ఉరుకుంటూ దిపకొంది. తన ఊరు చేరుకుంటాడనుకుంది. కాని ... కాని ... అయినా చట్టం సమాజం మగవాడి పక్షాన్నే ఉన్నాయి ధర ప్రకృతి ఉండగా వచ్చాతంటం తప్పు. అతను భర్తకాదు. పెళ్ళివ లేదంటే. పెళ్ళికాకుండా పిల్లల్ని కనడం యింకా పెద్ద తప్పు. అతను పెసలు కోసంగాని పెళ్ళాం పిల్లలు కావాలని కాదంటే. పెసలు పుచ్చుకుని పిల్లలకోసం ఎక్కాలంటకు మరి పెద్ద తప్పు!

నాలుగేళ్ళ అతను రాకపోయినా- ఎక్కడో ఓ చోట ఉన్నాడుగా అని ఎదురు చూసినప్పుడు- "మొగుడేడి. ఎక్కడున్నాడు. వదిలేసాడేమో. ఏం చూసాడో. లేకపోతే పిల్లల కోసమైనా రాడా." అంటూ దుమ్మెత్తి పోసారు. "జీవితం ఎలాగూ పోయింది. యింకేమిటి. అతను ఉండీ- వచ్చీ- సుఖమేదీ యింది- పిల్లలకోసం యిలా మోడు చేసుకుంటా "మఘుకుంటె"- యిలా అయింది.

ఏది న్యాయం?

తనలా మోసగింపబడిన స్త్రీలు ఎలా జీవించాలి? వారిపట్ల సమాజానికి చట్టానికి ఉన్న బాధ్యత ఏమిటి? ఇచ్చే రక్షణ ఏమిటి?

"పెళ్ళయినా- మూడేళ్ళు ఒకరికొకరు దూరంగా ఉంటే విడాకులు యిచ్చినట్టే లెక్క. నీ పిల్లలు కూడా తండ్రిని గుప్పెట్టలేరు. నీ నిర్ణయం మంచిదే. లేరావా!" మూసిన తలుపు తెరిచి వెలుగు తెచ్చింది, శాంతి. తన తోటి మరో టీచరు.

"ఈ వ్యవస్థలో యిలాంటి అవగాహన ఎందరికి ఉంటుంది శాంతి!" అంటూ బావురు మంది. పాతికేళ్ళకే రాధమ్మగా మార్చుకున్న రాధ.

వాడిన పూల తీగె

యం. జి. శాస్త్రి

"ఆ నర్స్! ఆపరేషను బెడ్ పేషంటుకి ఇంజక్షన్ ఇచ్చావా?"

"యస్ డాక్టర్!"

"సిట్రాసెరెట్" బాల్లు టక టక లాడించుకుంటూ. ఫుల్ వైట్ సూట్‌లో ఠీవిగా కదలిపోయాడు డాక్టర్ మధు

ఈ మాటలు చెవిన పడుతూనే. ఏదో ఆలోచిస్తున్న పార్వతికి వినబడాయి ఆమె మొహం ఏదో మధుర భావంతో రాగరంజిత మయింది. డాక్టర్‌కి నేనంటే 'ప్రత్యేకశ్రద్ధ' అనుకుంది. నా అనేవాళ్ళులేని. అంధకారమయ జీవితంలో, తనకేమో తమైనా కాంతి నిచ్చినట్టు. ఈరోజులే అనుకొంది పార్వతి తనపుట్టగానే తల్లీ తండ్రీ మాంజించారు. మామికి భారమై. అలనాపాలనా లేక అనాధాశ్రమపు కలుషిత వాతావరణంలోనే 18 సంవత్సరాలు గడచిపోయాయి

అందంగా వున్న, వయసులోని అమ్మాయి ఇటువంటి ఆశ్రమాల్లో వుండంటే ఎటువంటి పరిస్థితుల నెదుర్కొవలసివస్తుందో ఊహించుకుని కెయుక అర్పినామె క్రిస్టియన్ మిషనలో పరిస్థితి కొంత మెరుగని పించినా, భయంకరమైన ఆ అనాధ బ్రతుకు బాధాకరంగా ఉండేది పార్వతికి. అటువంటిస్థితిలోనే తనకి ఈ క్షయవ్యాధి అంకురించింది. పార్వతికి విరుగుపాటయింది. ఇక బ్రతకటం అనవసరమని, ఆత్మహత్య చేసుకోబోతుంటే.. ఒక్కసారి అ నెర్ ఎదురు అడ్డుపడ్డారు. ఆత్మహత్య మహాపాపమని జీవితంలో ముందు సుఖపడతావని పూర్చాదేశీసు కొచ్చి ఈ శానిటోరియంలో చేర్చించారు. తమ్ము ప్రత్యేకంగా డాక్టర్ మధుకి అప్పచెప్పారు. నిరాశా నిస్పృహలతో నిండిన తనజీవితంలో డాక్టర్ మధు పరిచయం ఆనందంతో నిండిపోయింది. ఎన్నో భయంకరమైన రాత్రులు దగ్గుతో ఊపిరాడక, గిలగిలా తన్నుకుంటుంటె దగ్గరికూర్చుని, విపులిద రాస్తూ, లాలిస్తుంటే "భగవాన్! ఈ మధుర క్షణాల్లోనే నన్ను విష్పగరా, తీసుకో" అని ప్రార్థించేది పార్వతి. ఎవరికోసం నేనింక బ్రతకాలి? అనే ప్రశ్న ఆమె మరచి పోయింది. జీవించాలని మమత. ఏవో కోరికలు కలగసాగాయి ఆమెకు. ఆరోగ్యం చేకూరిన వెంటనే- ఆమె మనసు కోలుకోసాగింది.

ఎక్కడో గడియారం 10 గంటలు కొట్టింది. ఆ వెనకే బూట్ల చప్పుడుతో ఉలిక్కిపడింది పార్వతి. "ఏమైందో ఈయింపో తెలుసా? రాత్రుళ్ళు తొందరగా పడుకోమని ఎన్నిసార్లు చెప్పాను? డాక్టరి మాట వినకపోతే ఎలా?" డాక్టర్ మధు మందలింపు స్వరంతో అన్నాడు. "నిద్దరావటంలేదు డాక్టర్! ఏం చెయ్యను?" పార్వతి మాటలకు, తుళ్ళిపడ్డాడు డాక్టర్. దగ్గరగావచ్చి, ఆమెను పరీక్షిస్తూ "నో మేడమ్! కండిషన్ ఈజ్ పర్ఫెక్ట్లీ ఆల్‌రైట్. దెన్ వాటిజ్ యువర్ ట్రబుల్?" నవ్వుతో దగ్గరగా నిలబడ్డ డాక్టర్, ఆ అర్ధరాత్రి పార్వతిని ఉక్కిరి బిక్కిరి చేసింది. సిగ్గుతో తలెత్తలేక దిండుతో ముఖం దాచుకుంటూ, "ఏం లేదు డాక్టర్! పడుకుంటున్నాను లెండి" అంది. శిల్పమలచిన సుందర శిల్పంలా వంపులు తిరిగి పడుకున్న పార్వతిని చూసి డాక్టర్ తేలికగా నిట్టూరుస్తూ వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి పడుకుంటూ, ఇక కొద్ది రోజుల్లో ఆమెను డిస్చార్జ్ చేయుమని చెప్పవచ్చు అనుకున్నాడు డాక్టర్. మరణ్ముఖమైన ఒకస్త్రీని రక్షించిన తృప్తి, అతన్ని పులకింప జేసింది." అసలు ఈ రోగులకు శరీరాలోకంటె మనసులోనే రోగం ఎక్కువ. ముందే మనస్సుపాడు చేసుకొంటారు ఏవేవో ఆలోచించి" అనుకుంటూ తృప్తిగా నిద్రపోయాడు డాక్టర్ మధు

"ఈ రోజు మిమ్మల్ని డిస్చార్జ్ చేస్తున్నారు తెలుసా?" నవ్వుతూ అడిగే సిస్టర్ ముఖంలోకి ఆశగా చూసింది పార్వతి. ఇంతలో, డాక్టర్ మధు రావటం చూసి, నర్సు దూరంగా వెళ్ళిపోయింది. "పార్వతీ, ఈరోజు నువ్వు ఇక్కడనుంచి వెళ్ళిపోవాలి. నువ్వు ఇప్పుడు పూర్తి హెల్తీగా తయారయ్యావు తెలుసా? ఉరికే దిగులు పెట్టుకొని ఇటువంటి రోగాలు తెచ్చుకోకు. ఆమె చేతులను తన చేతులతో ఊపేస్తూ, ఉత్సాహంగా అన్నాడు డాక్టరు. కృతజ్ఞతతో నిండిన పార్వతి కళ్ళు మెరుస్తుంటే ఒకసారి అతని వైపు చూసి తలదించుకుంది. ఏదో చెప్పబోయిన ఆమెను మధ్యలో ఆపేస్తూ, ఇంకా ఎక్కువ టైమ్‌లేదు మళ్ళీ తీరిగ్గా మాట్లాడుకుందాం కాని! సాయంకాలం మా ఇంటికిరా. మొదటిసారి మా ఇంట్లోకి నువ్వుగారు" తన మామూలు హడావిడి ధోరణిలో వెళ్ళిపోయాడు డాక్టర్ మధు

ఎన్నో మధురమైన ఊహలతో, కోరికలతో కొత్తపెళ్ళి కూతురిలా అలంకరించుకొని, డాక్టర్ మధు ఇంట్లో అడుగుపెట్టింది పార్వతి. "వాట్ మేడమ్! అంత సిగ్గుపడతారేం! డాక్టర్ ముందు నిగేమీదో మాట్లాడమ్మా అనె బాబుతే. రా! రా! కూర్చో!" కుర్చీ చూపించి లోపలికెళ్ళాడు ఆమె బహుశా వాళ్ళ అమ్మగారిని తీసుకొస్తాడుకాబోలు. నర్తమాలి కూర్చుంది పార్వతి. మధు తువ్వాలుతో చేతులు తుడుచుకుంటూ బయటకు వచ్చాడు. అతని వెనక ఒక పాతికేళ్ళ యువతి కాఫీ. టిఫిన్లతో నవ్వుతూ వచ్చింది. డాక్టర్ ముందుకొచ్చి, "మా గృహలక్ష్మీ, ఇంటి దీపం. నవ్వుతూ పార్వతికి పరిచయం చేశాడు. తెల్లబోతున్న పార్వతి మొహం తనదిక్కున కనపడకుండా డాక్టర్ అటు నిల్చుని, స్వయంగా తన చేతులతో కాఫీ కప్పు పార్వతి కందించాడు మధు. నిరాశ, జాలి, బాధ పెనవేసుకొని, తనవైపే చూస్తున్న "పార్వతి కళ్ళలో కళ్ళు కలుపుతూ "తాగు పార్వతీ!" అదే వందిరద్దు పలికింది డాక్టర్ మాటలకు యాంత్రికంగా కాఫీ, టిఫిన్లు పూర్తి చేసింది పార్వతి. "మీ గురించి మావారు ఎప్పుడూ చెపుతుంటారు. మీకు తగ్గటం చాలా విశేషంగా చెప్పుకుంటున్నా మ" నవ్వుతూ మాటాడే శారదవైపు సరిగా కళ్ళెత్తి చూడలేక పోయింది పార్వతి. ఏదో ఆలోచిస్తూ, శూన్యంలోకి చూస్తూ మాట్లాడే ఆమెను చూసి శారద నిర్ఘాంత పోయింది. డాక్టర్ మధు రండి హాల్లో కూర్చుందాం అంటూ పార్వతిని లేవదీసి తనతో తీసుకెళ్తుంటే, కాఫీ కప్పుతో ఇంట్లోకి దారితీసింది శారద. "ఆయన తత్వం నాకు తెలుసు అందరితోనూ సరదాగా ఉంటారు. అందులో రోగులంటే ప్రత్యేక శ్రద్ధ" అనుకుంది ఆమె.

హాల్లో ఆమెను ఒక సిమెంట్ బెంచి మీద కూర్చోబెట్టి, తాను ప్రక్కనే కూర్చుంటూ, "ఎందుకలావున్నావ్?" అని సూటిగా కళ్ళలోకి చూస్తూ అడిగాడు డాక్టర్. పార్వతి మాట్లాడలేదు ఆమె చెయ్యి పట్టుకుని, కళ్ళలోకి చూస్తూ "నామీద కోపమా!" అడిగాడు అతను. పార్వతి కళ్ళల్లో నిండిన నీరు బుగ్గలమీదుగా జారి అతని చేతుల మీద పడింది.

డాక్టర్ కదిలిపోయాడు. ఆమె చేతులను తన చేతులోకి తీసుకుంటూ "నేను కొన్ని మాటలు చెపుతాను. పార్వతీ! శాంతంగా వింటావా? పార్వతి మాట్లాడలేదు.

"నీ మనసు నాకర్థం అయింది. పార్వతీ! నువ్వు ఏదో కోరికలు పెంచుకొన్నావు. బహుశా, నేను వాటిపుట్టుకకు. వ్యక్తికి దోహదం చేసివుంటాను. నాకు తెలియకుండా అది జరిగలేదు. ఒక పేషంట్ విపరీత పరిస్థితులలో, దిగులుతో కుంగి కృశించిపోతుంటె "భరించలేని నాహృదయం అందుకు ప్రోత్సహించింది. నిన్ను బ్రతికించలని. నీలో ఆశలు నింపి, జీవం పొయ్యాలని నేనెంత కృషిచేశానో ఆ భగవంతుడికే తెలుసు పార్వతీ!. నువ్వు రోజురోజుకూ కోలుకుంటుంటే, నేను సంతోషించినంతగా మరెవ్వరూ సంతోషించి ఉండరు. రాత్రింబవళ్ళూ, నా సేవలతో, మందులతో క్రొత్త ప్రాణం పోసుకుని, నువ్వు కళకళలాడుతుంటె, వ్యక్తిగ దిక్కు, తన న్నిపిచూసే కలిగే ఆనందం నాకూ కలిగింది పార్వతీ! ఎన్నో సార్లు నాకు చెప్పాలనిపించి ఒకపావు అంటావని చెప్పాలనిపించినా, అనవసరమను కొన్నాను పార్వతీ!

(మిగతా 4వ పేజిలో)

నవ కాంతి కిరణాలు

—అడవికొలను పార్వతి

సాటి రచయిత ప్రతిభ చూడలేక
విషం దాచిన చిరునవ్వుల్ని వెలిగక్కి
కత్తులమారి మన సత్యాలు మారే రోజుకోసం
న్యాయం. ధర్మం. అనురాగం. అభ్యుదయం రచనల్లో నిలిపి
ఆచరణలో ఆయువంత స్వార్థాన్ని ఎదుటకొలిని
వారి ఆత్మల పరిణతి చెందేరోజు కోసం
రచయిత రచనల్లో వలెనే
మాటల్లో చేతల్లో కాంతికాంతి వెలిపిరిని
ఈర్ష్యా ద్వేషాలు మూకంగా విసిరి
మిత్రుల సాహితీ రసామృతంలో
రాగమయంగా చేసే రచయిత ఆంతర్యం
ఒకరి అంతరంగంలా అవరాదే రోజుకోసం
ఇక్కడ ఈ తిమిరకోణంలో
వెయ్యికళ్ళ ఎదిరి చేసి చూస్తున్నాను
రచనా రంగంలో కాలుష్యం ప్రవేశిస్తే
మనస్సులు మలిన మౌతాయి
మానవతా నవకాంతి కిరణాలు ప్రకాశిస్తే
అంతులో అంధకారం తొలగిపోతుంది.

కరీంనగర్ సాహితీవికాసం

(గత వారం తరువాయి)

జగిత్యాలనుకొంటున్న కొందరు సాహితీ కార్యక్రమాలలో అగ్రతాంబూలము నందుకొన్నది. ఇక్కడి భారత సాహితీ సంస్థ ఆధ్వర్యాన అనేక కార్యక్రమములు జరిగినవి. ఈ సంస్థ కార్యదర్శులైన శ్రీ అందె వెంకటరాజముగారు విద్వత్ కవులు వానమామలై వరదాచార్యులవారి ప్రియశిష్యులు వీరికి "మధురకవి" అనే సార్థకమైన బిరుదు వున్నది వీరి కవితలు నారాయణరెడ్డి దాశరథి మొదలైన ప్రముఖుల చే మెప్పును పొందినవి. వీరు పద్యగద్యములను హృద్యముగా నడిపించే ప్రతిభాశాలురు. వీరిరచనలు. (1) నవోదయం ఖండకావ్యం. ఇదివరదాచార్యులవారికి అంకితమీయబడినది. (2) భారతవాణి. నాటికల సంపుటము. (3) మణిమంజూ, పద్యగేయ సంకలనము. (4) భువనవిజయం. నాటకం, ఈ నాటకం కరీంనగర్ జిల్లా పరిషత్ నాటక పోటీలలో ప్రథమ బహుమతిని గెలుచుకొన్నది. పలుచోట్ల ప్రదర్శింపబడి ప్రేక్షకుల మన్ననలు పొందినది. వీరి అముద్రిత గ్రంథములనేకములున్నవి. వీరికనేకమంది శిష్యులున్నారు. వారిలో శ్రీ బలిజేపల్లి సుధాకరరావు పేర్కొనదగినవారు ఈయన సాంప్రదాయిక కవి. కోరుట్ల కవులతో కళాకారులతో మిరుమిట్లు గొలుపుతున్నది. సాహిత్యానికి "భారతి సాహితీ సంస్థ చేసిన సేవ గణనీయమైనది. అభినవ పోతన శ్రీ వానమామలై వరదాచార్యులవారి షష్టిపూర్తి మహోత్సవము. ఘనంగా జరిపి కరీంనగర్ చరిత్రలోనే రికార్డ్ సృష్టించారు.

కోరుట్లకు తాలూకా కేంద్రమైన మెట్‌పల్లి తాలూకాలో అధ్యాత్మరామాయణమును రాసిన శ్రీ తక్కాది కృష్ణశర్మగారు అభినందనీయులు. గతంలో రామచంద్రరావుగారును, సంస్కృతాంధ్ర మహాకవులైన శ్రీ కోరుట్ల శతావధాని కృష్ణమాచార్యులుగారు ఈ తాలూకాలో సాహితీ చైతన్యమును లేవదీసినారు.

గోదావరీతీరంలో ఉన్న ధర్మపురి. మంథని గ్రామములలో పలువురు పండితులున్నారు. "ధర్మపురి రామాయణం" చాల సుప్రసిద్ధమైనది దీనిని రచయిత శ్రీ శేషాద్రికవి క్రీ.శ. 1780 ప్రాంతమున రచించబడినదని ఆరుద్రగారు వారి సమగ్రాంధ్ర సాహిత్యమందు తెలిపిరి. ధర్మపురిలో పలుసంస్కృతకవి. శ్రీ కొండె రాజన్న కవి. తరాత తందటట్ల జనార్దన్ రెడ్డి ఈయన పతనక. శామ్‌సుందర్ గుండయ్య మొదలైనవారు ప్రసిద్ధులు. మంథని తాలూకా కేంద్రము. ఇచ్చట "మంథన రామాయణము" 1884లో వెలువడింది కర్త శ్రీ ముద్దయకవి వీరేకాక మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నర్సింహారావుగారు ఇక్కడివారే ఈయన జ్ఞానపీఠ బహుమతి పొందిన విశ్వనాథ వేయిపడగలను హిందీలోకి అనువదించారు. పెక్కుకృతులు చేసారు. ఇంకను మిద్దె రామకృష్ణయ్య వృద్ధులు, మంచి సంప్రదాయకవి. శ్రీమతి రాజమణి వంగర మొదలైనవారెందరోకలరు. ఎడుశాలకు కేంద్రమైన కరీంనగర్ స్థానిక కవుల గురించి తెలుసుకొందాము విద్యాదానమెవున్న సాహిత్యం స్వాతంత్ర్యానంతరం మేల్కొన్నదని చెప్పవలెను 1951లో కొన్ని లిఖితమాన పత్రికలతో ప్రారంభమై ప్రారంభ రచయితలకు ప్రోత్సాహమెదగా విలచిన పత్రిక సారస్వత జ్యోతి ఈ జిల్లా రచయితలెందరినో ఆకర్షించింది. అప్పట్లో ఏ సంస్థ పుస్తక ప్రచురణ చేపట్టలేదు 1967 ప్రాంతంలో యువరచయితలు కొందరు విద్యుల్లత అనే పత్రిక నడిపారు. ఆ తర్వాత గౌతమి. గరెపెల్లి సత్యనారాయణరాజుగారి సంపాదకత్వంలో వెలువడింది తర్వాత ప్రతిధ్వని శ్రీ పురాణ్డగారి సంపాదకత్వాన వెలువడి ఆగింది. విద్యార్థి జ్యోతి. డి. ప్రభాకర్ సంపాదకత్వాన వెలువడి ఆగింది అధ్యాపకజ్యోతి నడుస్తున్నది.

వేములవాడనుండి "ఉదయ సాహితి" సంపాదకులు శ్రీ పొత్తంద్ర మౌళిగారు జగిత్యాలనుండి "సాహితీ మిత్రదీపి" మొదలైన పత్రికలు సాహితీ చైతన్య ప్రతీకలైనవి.

కరీంనగర్ జిల్లా సాహితీ చరిత్రలో శ్రీ జువ్వాడి గౌతమరావుగారు మొదట పేర్కొనవలసినవారు. బౌద్ధమతానికి బుద్ధుడెంత సేవ జేసాడో వీరు కూడా సాహిత్యానికి అంతటిసేవ చేసారు. వారి సేవలాఘనీయమైనది. గౌతమరావుగారు మంచికవి. విశ్వనాథవారికి ఆప్తులు. వీరి విశ్వనాథవైభవాన్ని ఇటీవలే యువభారతి ప్రచురించింది. సాహితీసేవ చేసినవారిలో శ్రీ గరెపెల్లి సత్యనారాయణరాజుగారు గణనీయులు. వీరికవితగారెలు తిన్నట్లుగా వుంటుంది. వీరు బహుగ్రంథకర్తలు దాశరథీ నారాయణరెడ్డివంటి మహాకవుల మెప్పును పొందిన కవిరాజు. ఇంకను శ్రీ ముద్దసాని రాంరెడ్డి వీరి కవితముక్కు తిమ్మన. కవితవలె ముద్దు ముద్దుగా వుంటుంది. వీరి రచనలు. పలుపత్రికలలో సువరివయాలు. వీరి తొలిగ్రంథం సువర్ణవరం వారి జీవిత చరిత్ర. (2) లండన్‌లో ఒకరాత్రి అనువాద నవల. వీరి వ్యాగ్రామం పుట్టారు. వీరు గోలకొండ పత్రికలో సహాయ సంపాదకులుగాను జిల్లావార సంబంధ శాఖాధికారిగా పనిచేసి పిదప కటు నడుము విరిగి శయ్యాతల్పగతులై వున్నారు. ఇంకను పలువిధములైన రచనలు చేసిన వారిలో మలయశ్రీ గారు ఒకరు, ఈయన పేరులోనే కాదు కవితా తీరులో కూడ మలయ పవనం. ఈయన కవిత మకరందమును బోలి మధురమై కరుణశ్రీ పద్యాలవలె. కర్ర పేయంగా సాగిపోతుంది. పద్యమెంత కమ్మగా చదువుతా. గోగేయాన్ని అంత అందంగా చదవగల ప్రతిభాశాలి మలయశ్రీ వీరు అడపాదడపా 1960 నుండి రచనలు సాగిస్తున్నారు. వీరి తొలికృతి పద్యకావ్యం కావ్యమందిరి 1968లో అచ్చై వానమామలై సోదరుల మన్ననలను పొందినది.

బాపూజీ శతజయంతికి అతని అమృత స్మృతికి, "అమృతం మూర్తి" అనే గేయకావ్యాన్ని అంకితమిచ్చారు. తర్వాత కవితానికేతన్ 1973లో "నవీన సత్యాలు" అనే రచన కవితా ముకికం, "తరంగిణి" అనే కరీంనగర్ కవుల సంకలనం వెలువరించారు. మలయశ్రీ పద్య గద్య వచన నాటక ప్రక్రియలలో సిద్ధ హస్తుడు విశ్వనాథ వారిలాగా ఈయన చేపట్టని ప్రక్రియలేదు పట్టింది బంగారం చేయగల దిట్ట. అందుకే ఆయన వ్రాసిన "శాంతిపథము" అనే నాటకానికి 1973-74 సంవత్సరములో ఉత్తమ నాటకంగా ఎన్నిక చేయబడి 5000/ రూపాయల అవార్డ్ పొందడమే కాకుండ ఎ. పి. ఇంటర్ మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకంగా నియామకమైనది. ఈ నాటకంతో మలయశ్రీ తెలుగుదేశంలో "శాంతి పతకాన్ని" ఎగురవేసారు. నాటకాలే కాకుండ బాలసాహిత్యంలో కూడ మలయశ్రీ మంచి కృషి చేసాడని చెప్పవచ్చును దానికి వారి "రంగుల పిట్టలు" నిదర్శనంగా నిలువగలదు. ఈరచనతో ఆయన పిల్లల మనస్సులో పిట్టగూడు కట్టుకొన్నాడు శాంతి పదముతో ఆ పిట్టగూటిలో శాంతి కపోతాన్ని కాపురముంచాడు. ఈరంగుల పిట్టలన్ని గేయాలు బాలసాహిత్యానికే బంగారు కిరణాలు. ఇంకను అముద్రిత రచనలు చాలవున్నాయి. త్వరలో వెలువడనున్న జానపద గేయ కావ్యం: "పల్లెసీమ" "సంపూర్ణ" అనే నవల, "కలం పలికింది" వచన కవితలు. దేవరహస్యాలు డాక్టర్ సి. నారాయణరెడ్డి గారిచే అభినందింపబడిన "నాగళిక" అనే గేయ కావ్యం మొదలైనవి. వీరి రచనలు పలుపత్రికలలోను ఆకాశవాణిద్వారా పాఠక మహాశయులకు సుపరిచితాలే ఇన్ని రచనలు చేసిన ఈ కవిది కరీంనగర్ జిల్లాలోని చెంజెర్ల గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి కవితా వ్యవసాయంచేస్తూ అనేక కృతులను చేస్తున్న అమృతకవి మలయశ్రీ హైదరాబాదులో యువ భారతికి సలహాదారులుగాను సభ్యులుగాను వుంటున్నారు. శ్రీ తిరుమల శ్రీనివాసాచార్యగారిది కరీంనగర్ జిల్లా నారాయణ పురం గ్రామం వీరి కవితా పరిమళం అలోకని దీటయేలేదు. వీరి కవిత "ఇరిగిపోని గంతమై" తెలుగు సాహిత్యానికే అందమెన బంధముగా నిలిచింది. వీరి రచనలు పలు పత్రికలలోను ప్రచురింపబడినాయి. వీరు కావ్యగానంచేస్తే అమృత పానంలా వుంటుంది. మంచి గళం అంతకు మించిన కలం. శ్రీ తిరుమల. వీరే కాక శ్రీ వేములవాడ సురమౌళిగారు గండి కేశవరావుగారు చెప్యాల రామకృష్ణారావుగారు శ్రీ మహ్మదాలి గారు. గుండారెడ్డిపల్లె సిద్ధప్పగారు ప్రసిద్ధ కవులైన శ్రీ కాశీనాథం జగన్నాథంగారు, కొడిమ్యాల స్వామిరెడ్డిగారు. నగునూరు మల్లయ్యగారు. కె. వెంకటరాజుగారు. కొట్ల సత్యనారాయణగారు. చందుపట్ల జనార్దన్ రెడ్డిగారు, తంగెళ్ళపల్లి ముత్తయ్య. కొమ్మెర లింగమూర్తి కరీంనగర్. దుద్దెనపల్లి విశ్వనాథశాస్త్రి హుస్నాబాద్‌లో. కె. గాలిరెడ్డి. తేలుకుంట లక్ష్మయ్య. ఎలిగేడ్ వెంకటాద్రి ఎస్. కె. పి. కొత్తపల్లి వేదాంతం రంగాచార్య కమాన్‌పూర్. శ్రీ వానమామలై జగన్నాథాచార్యులు పోతురెడ్డి పేట రామచంద్రశర్మ కొలనూరు జి. మల్లేశం, అంతకపేట. అటు మంథెనలో గీతరాయలాంటివి. శ్రీ గిట్ల జనార్దన్ రెడ్డిగారు నూతన చైతన్యంతో సాహితి క్షేత్రాన్ని సుసంపన్న చేస్తూ వుంటూ ఇరుగుపొరుగు జిల్లాలనుండి వుద్యోగరీత్యా వచ్చిన కవులు ఉడతా భక్తిగా అంతో ఇంతో సాహితీ చైతన్యానికి పాటు పడ పడుతున్న వారిలో, "శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు" శ్రీ సంపత్ కుమారాచార్యగారు నవలా రచయిత శ్రీనవీన్ గారు సుధామ. ఆదుట్ల భాషాచార్య. శ్రీమతి వేదమతీదేవి. శ్రీమతి పద్మారంగా కథా రచయిత జాడిగిరి పోతరాజు. కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన శ్రీ మాలకొండయ్య మొదలైనవారు అభినందనీయులు. ఇలా కరీంనగర్ జిల్లా సాహితీ వికాసం దినదిన ప్రవర్ధమానమై మూడు పువ్వులారు కాయలుగా ఆంధ్ర దేశానికే ఆదర్శప్రాయమై అలరారుతున్నది.

(అయిపోయింది)

రు.1.50 ఆదా

ఒకేసారి మీరు రెండు 400 గ్రాముల **గ్లాక్సోస్-డి** ప్యాక్‌లు కొన్నప్పుడు.



గ్లాక్సోస్-డి నిముషాల్లో మీ అలసటను దూరంచేసి, చలాకీగా ఉండేలా చేసే శక్తిని యిస్తుంది. ఇవాళే రెండు 400 గ్రాముల గ్లాక్సోస్-డి ప్యాక్‌లు కొని రు. 1.50 ఆదా చేయండి

త్వరపడండి! ఈ కానుక జూన్ 30, 1976 వరకు లేదా సరుకు ఉన్నంత వరకు. ఈ కానుక సదుపాయం వినియోగించు కోవటం ఎంతో మీ యిష్టం.

ఈ కూపన్‌ను నింపి, చింపి, మీ డీలర్‌కు యివ్వండి.

(పెద్ద అక్షరాలతో నింపండి)

వినియోగదారుని పేరు ....

చిరునామా ....

డీలర్ పేరు .... ఊరు ....

డీలర్‌కు- ఈ కూపన్ వలన, వినియోగదారునికి, రెండు 400 గ్రాముల గ్లాక్సోస్-డి ప్యాకులు కొన్నప్పుడు రు. 1.50 తగ్గింపు. దీనిని పై వివరాలతో సరిగ్గా, స్పష్టంగా, పూర్తి చేసిన పక్షంలో. ఎంపటానికి వీలైన గ్లాక్సోస్-డి పేరున్న పై కాగితాన్ని రెండు 400 గ్రాములపైనుంచి చింపి, కూపన్‌తో జతపరిచి, మా సేల్స్ రిప్రెజెంటేటివ్‌కు యివ్వండి. అప్పుడు మేం మీకు ఒక 100 గ్రా. గ్లాక్సోస్-డి ప్యాక్ యిస్తాం. కృతజ్ఞతలు.

ఫ్యామిలీ ప్రొడక్ట్స్ డివిజన్,
AB గ్లాక్సో లేబరేటరీస్ (ఇండియా) లిమిటెడ్

daCunha/GL/38a Tel

కుష్ఠురోగ నివారణోపాయాలు

(గతవారం తరువాయి)

కుష్టువు రోగులకు చేతికి కాళ్లకు మొదలకు వాటికి జ్ఞానేంద్రియజ్ఞానాన్ని చేర్చే నరములకు ఆవ్యాధి సోకి నొప్పి, వేడిమి, చల్లదనం, రాపిడి మొదలగు వాటిని తెలుసుకునే శక్తి నశించి పోతుంది. ఇటువంటి వారు ప్రపంచంలో లక్షలాదిమందికలరు. ఇది చాలా బాధాకరమైన విషయం.

కుష్టు రోగముగల చిన్నపిల్లలు తమతోటి ఆటగాండ్రతో చాలా మోటుగా తమ చేతులతో ప్రవర్తిస్తారు. వీరు తమ చేతివ్రేళ్ళపైన సూటిగా సూదులు గ్రుచ్చి ప్రదర్శిస్తారు. మిగతా వారిని ఆవిధంగా చేయమని సవాల్ కూడా చేస్తారు. దానితర్వాత ప్రేళ్ళకి చిన్న గాయమే అసలు వాటిని పోగొట్టుకుంటారు. అలాగే కాఫీ, టీ మరియు ఇతరములైన వేడి పానీయములు త్రాగు ఈ రోగులు వేడిగావున్న గ్లాసులను అది ఎంత వేడిగా వున్నా సరే దాన్ని మామూలుగా పట్టుకొని కాఫీగ్లాసులను పెదాలకు అన్చుకొంటారు అది వేడిగా వుందని పెదాలు అప్పుడు చెబుతాయి (పెదాలకు స్పర్శజ్ఞానం కుష్టువునందు సామాన్యంగా వుంటుంది) ఈ లోగానే చేతివ్రేళ్లకు బొబ్బలు వస్తాయి. కాని నొప్పిలేని కారణంగా రోగులు అది గమనించరు. అతర్వాత ఆ బొబ్బలను చూచినా, నొప్పిలేని కారణంగా వాటికి తగిన విశ్రాంతి చికిత్స చేయరు. అందువలన వాటికి చీము పట్టి కుళ్లి చేతి వ్రేళ్లు రాలి పోవును. ఎవరైనా ఈ రోగుల్ని మీచేతి వ్రేళ్లు ఎలా పోయాయి అని ప్రశ్నిస్తే కుష్టువు నాచేతి వ్రేళ్లను తినివేసిందని సమాధానం చెబుతారు. కాని అది నిజంకాదు. విజ్ఞానమంటే కుష్టు వ్యాధి స్పర్శను తెలుసుకునే శక్తిని నిశింపజేసింది. దానికితగిన జాగ్రత్త తీసుకొనని కారణంగాఅవి పోయినవి.

పైగా వీరు తమ చేతుల్ని పని ముట్లవలె వుపయోగిస్తారు. అందువల్ల వాళ్ల చేతుల్ని ఎంత బలంగా వుపయోగిస్తున్నారో వారి చేతులు పొందే స్థితి వారికి తెలియదు. క్రమేపీ వారి చేతులు ఎగలడం, కాలడం లేక దెబ్బలు తగలడం జరుగుతుంది అయినప్పటికీ వారు వారిచేతులకు మామూలు మనుషులు ఇచ్చేవిశ్రాంతి ఇవ్వకుండా వాటిని వాడుతూనే వుంటారు. కారణం వారికి నొప్పి తెలియకపోవడమే ఎందుకంటే మానవుడు తన శరీరావయవాలకు ఏదో ఒక పని ఇవ్వడం తప్పదుగా మరి ఉదాహరణకు వృత్తులరీత్యా కొందరి గురించి చూద్దాం: బట్టలను ఇస్త్రీ చేసే ఇనుప పెట్టె ఒక్కొక్కప్పుడు అతివేడిగా అయి దానికి వుండు పిడి కూడా చాలా వేడెక్కి వుంటుంది. దానిని వుపయోగించి రోగి ఆ వేడిని తెలుసుకొనలేక చేయిని కాల్చుకుంటాడు. బట్టలను కుట్టు దర్జీ కొన్ని సమయాల్లో ఇతరులతో మాట్లాడుతూ అజాగ్రత్తగా వుండుటవలన కుట్టు మిషన్ సూది తన చేతి ఇవతలనుంచి అవతలకు వస్తుంది. కాని అతడు ఏమాత్రం బాధను అనుభవించక బల్ల మీద ఆ గాయముద్వారా వచ్చినరక్తాన్ని చూసి ఆశ్చర్యపోతాడు ఈ రోగి ఎక్కడిదని? రోజూ వంటచేసే వాళ్లు తమ చేతుల్ని కాల్చుకోకుండా వుండటం కద్దు అడవిలోనికి కట్టెలకు పోయే మనిషి తనచేతికి దెబ్బలు తగలకుండా వుండడం కష్టం. వ్యవసాయంచేయు రైతు తన చేతులో గడ్డ పలుగును వాడునపుడు దానిని అతిగట్టిగా పట్టుకొని "ఎందుకంటే అతనికి స్పర్శ లేదుకనుక" పనిచేస్తాడు. తర్వాత చేతికి బొబ్బలు వస్తాయి. అలాగే కుమ్మరి వడ్రంగి కంసాలి మొదలగు వారందరు ఏదోరూపంలో గాయాలకో లేక కాల్పులకో గురవుతుంటారు. మరియు సిగరెట్, బీడి, చుట్టలు కాల్చువారు వాటిని చివర వరకూ కాలుస్తూనే వుంటారు. అనగా వాటి వేడి పెదాలకు తగిలి అబ్బా అనే దాకా ఎందుకంటే వాళ్ల వ్రేళ్ళకి వేడి తెలియదు.

"స్పర్శలేదు కాబట్టి" అతర్వాత ఎప్పుడో చూస్తారు వారి చేతివ్రేళ్లకు పట్టిన బొబ్బలు ఇటువంటివి చాలా ప్రమాదాలు కలవు. ఎందుకంటే స్పర్శజ్ఞానాన్ని కోల్పోయిన చేతులు దాదాపు గ్రుడ్డిచేతులు అనవచ్చు సాధారణంగా ప్రతివారు ఏదో ఒక పని చేయడం మూలాన ఏదో ఒక్క రకమయిన దెబ్బలకో లేక కాల్పులకో గురి తప్పకుండా కావలసి వస్తుంది. కాని మనకు తగినంత వచ్చిన స్పర్శజ్ఞానం మూలాన దెబ్బ తగిలిన భాగానికి అది పూర్తిగా నయమగు వరకు తగినవిశ్రాంతినిస్తాము అందువలన ప్రతి వాటికి దీనివలన ఏ నష్టం జరుగదు. కాని బాధాజ్ఞానాన్ని కోల్పోయిన కుష్ఠు రోగులు తగిలిన లేక కాల్పులకు గురయిన భాగాలకు విశ్రాంతినివ్వక వాటిని దాదాపు పనిముట్లవలె వాడుతారు. అందువలన దెబ్బలు తగిలిన భాగాలు మాటి మాటికి దెబ్బలకు కాల్పులకు గురవుతూ చీము పట్టి (కుళ్లి రోగిని ఏ కారణ్యానికి దయనీయమైన హీన స్థితికి తీసుకొని వస్తాయి. అతర్వాత వీరు సమాజానికి ఒక పెద్ద సమస్యగా మారుతారు.

చేతి వ్రేళ్లు పాడయిపోవడానికి అశ్రద్ధ కాని వేరుగా కుష్టు వ్యాధి కాదు. కుష్టువు వాళ్లకుండు స్పర్శను నాశనం చేస్తుంది. ఈ విషయం ఖచ్చితంగా ఎప్పుడైతే రోగులు తెలుసుకుంటారో అప్పుడు వాళ్ల చేతులను చేతి వ్రేళ్ళను కాపాడటం నేర్చుకొనవచ్చు.

చేతులు కాపాడుకొనే మార్గాలు

వేడి వస్తువులను పట్టుకొనుటవలన చేతులు కాల్పులకు గురికావచ్చు లేక దెబ్బలు తగలడం మూలాన చేతులు పాడవవచ్చు. దీనిని గురించి అతి జాగ్రత్తగా ఆలోచిస్తే కాల్పుల మరియు దెబ్బల నుండి మనకుండు బాధాజ్ఞానం మనల్ని ఏ విధంగా కాపాడుతుందో తెలుస్తుంది. ఆశ్చర్యం కదూ! వేడి కాఫీ గ్లాసును తాకిన వెంటనే అది చాలా వేడిగా వుందని మనకు తెలుస్తుంది. అది చల్లారు వరకు ఆగి వుంటాము. ఒకవేళ చేతికి ఆ స్పర్శ జ్ఞానం లేకపోతే కాఫీ గ్లాసును తీసుకొని త్రాగేందుకు పెదాల వద్ద పెట్టుకొని అప్పుడు అది చాలా వేడిగా వుందని గుర్తిస్తాము. అప్పటికే చేతులకు పొక్కులు రావచ్చును. అలాగే ప్రతి రోగి విషయంలో "స్పర్శ జ్ఞానాన్ని కోల్పోయిన వారిలో"

ఈ కాలిన బొబ్బలవలన కలుగు ప్రమాదమును తెలుసుకుంటేముందుగా జాగ్రత్త పడడం అంత పెద్ద కష్టం కాదు. ముఖ్యంగా కాఫీ త్రాగు రోగులకు కాఫీ త్రాగడానికి (ఇన్సులేటెడ్ టంబ్లర్) ఇది ఒకరకమైన ప్లాస్టిక్ గ్లాసు ఇది ప్లాస్కు వలె వుండును, దీనితో కాఫీ తాగిన యెడల చేతులకు వేడి తగులదు. అది ఎంత వేడిగా వుందో పెదాలకు తెలుస్తుంది అప్పుడు హాయిగా వారికి వీలయిన వేడితో త్రాగవచ్చు. ఈ ఇన్సులేటెడ్ గ్లాసు బజారులో దొరుకును. ఒక వేళ దీనిని రోగి కొనలేని యెడల కట్టెతో చేసిన పిడిని గ్లాసుకు తగిలించి త్రాగవలెను. లేదా మందమయిన గుడ్డతో గ్లాసును పట్టుకొని కాఫీ త్రాగవలెయును. అప్పుడు వేడి చేతులకు సోకదు. (కాని రోగి త్రాగే కాఫీ సదా వేడిగా వుంటుందనే నగ్నసత్యాన్ని మరువరాదు). ఇక పొగ త్రాగు రోగులు స్పర్శ జ్ఞానాన్ని కోల్పోయిన యెడల వారు వెంటనే పొగ త్రాగడం మాని వేయాలి. మానలేని యెడల పొగత్రాగడానికి సిగరెట్ హోల్డరును వాడవలెను. అలాగే వంటపని చేయువారు కట్టెలను నిప్పులను వుపయోగించు సమయాల్లో చెక్కపిడిగల పొడుగాటి పటకారును ఉపయోగించాలి. వేడి పాత్రల్ని పట్టుకొవలసివస్తే చాలా దళసరి మసిగుడ్డతో జాగ్రత్తగా పట్టుకోవలెను. పొయ్యి మీద వుడికే పదార్థాలను కలియపెట్టవలసి వస్తే దానికి తెడ్డును (కర్ర చెంచాలు) వాడుకోవాలి. నిప్పులు దగ్గరగా కూర్చోటం లేదా నిల్చోటం చేయరాదు. అప్పుడే చేతులు అపాయం నుండి క్షేమంగా వుంటాయి. ఈ రకమయిన జాగ్రతను విధిగా ఒక అలవాటుగా వృద్ధి చేసుకోవాలి. ఇస్త్రీ చేయువారు ఇస్త్రీ పెట్టెకుండే చెక్క పిడిని కొంచెం ఎత్తుగా వుండేటట్లు అమర్చుకోవాలి దానివల్ల వేడి చేతికి తగిలే అవకాశం తగ్గిపోతుంది కట్టెలు తెచ్చే వారు స్పర్శజ్ఞానం లేని ఎడల వారి చేతులకు ఊలు దారంతో అల్లిన తొడుగులను వాడాలి (గ్లోవ్) ఇవి గడుకుగా వుండు కట్టెలవలన చేతులకు తగులు చిన్న చిన్న గాయాలను ఏర్పడకుండా కాపాడుతాయి. వ్యవసాయం చేయు రైతులు గడ్డపలుగు చలికపార మొదలగు వ్యవసాయ పరికరాలను వాడుతుంటారు. వారు వాటిని పట్టుకొనే స్థలమందు రబ్బరును అతికించాలి. అది మెత్తగా వుండి పరికరములతో పని చేయునప్పుడు రాపిడి సంభవిల్లు బొబ్బలను రాకుండా కాపాడును. అలాగే కమ్మరి, వడ్రంగి మొదలగు వారందరూ వారి వారి పనిముట్లకు పై చెప్పిన విధంగా ఎమ్. సి. ఆర్. అనే రబ్బరు అతికించిన యెడల వారి చేతుల్నివారు కాపాడుకోగలరు. అలాగే స్పర్శజ్ఞానాన్నికోల్పోయిన ఈ రోగులు వారి చేతుల్ని కొన్నికొన్ని సమయాల్లో చాలా బలంగా ఉపయోగిస్తారు. ఉదాహరణకు సమ్మెటతో ఇనుముపై కొట్టవలసి వస్తే మామూలుగా స్పర్శ జ్ఞానం కలవారు కొద్ది బలంతో (అనగా ఎంత బలం ఉపయోగిస్తే చేతులకు బాధ లేకుండా వుండునో అంత బలంగా కొట్టుదురు) అదే చేతుల్లో స్పర్శలేని రోగి సమ్మెటను అతిబలంగా పట్టుకొని ఇనుముపై గట్టిగా కొట్టును. ఎందుకంటే అతనికి బాధ తెలియదు కాని అతని చేతుల మీద బొబ్బలు రావచ్చు లేదా చేతి వేళ్ల యొక్క చిన్న చిన్న ఎముకలు విరిగి కూడా పోవచ్చు. కాబట్టి ఈ రోగులు యిటువంటి మొరటు పనులు అతి సునాయసంగా చేయుదురు. కాని వారి చేతులు పాడయిపోతున్న సంగతి తెలుసుకోడానికి నిర్ధారణ ఏడాది కేడాదికి వ్రేళ్ల కొనలు మొద్దుబారి గట్టిగా అయిపోతాయి. వీటిని మోటుపనులకు వాడకుండా వుండడంవల్ల అరికట్టవచ్చు. అలాగే సమ్మెట చేతినుండి జారి పోకుండా తేలికగా పట్టుకుంటూ వాడాలి. దానికి ఎంత శక్తి అవసరమో అంతే శక్తిని ఉపయోగించాలి. దీనికి అంతటికీ తగిన శిక్షణ అవసరం. ఒక్కసారి ఈ సంగతి క్షుణ్ణంగా అర్థమయ్యేటట్లు తెలుసుకున్నట్లయితే అనువు పెట్టలేని బలాన్ని గురించి చేతులను నష్టపడకుండా రక్షించుకోవచ్చు.

కొన్ని సందర్భాల్లో కుష్ఠువు చేతులకు కూడా వ్యాపించవచ్చు. ఒక్కొక్కపుడు కుష్ఠువు యొక్క విపరీత పరిణామంలో జ్వరం వచ్చి వేళ్ళు వుబ్బును. వ్రేళ్ల ఎముకలు మెత్తపడును. విపరీతమైన పోటువచ్చును. అలాంటప్పుడు వెంటనే తగిన వైద్య చికిత్స భౌతిక చికిత్స చేయించిన యెడల ఈ స్థితి ఉపశమించి తిరిగి యధాస్థితికి రావచ్చు. తర్వాత కొంత మందికి అరచేతిలోని కండరాలు చైతన్య రహితమైనందు వల్ల అరచేతులు వికృతమైపోతాయి. చేయి పక్షి కాలు వలె (క్లా హాండ్) మారును. (వీటి నివారణ శస్త్ర చికిత్స ద్వారా చేయవచ్చు) కాని అలాంటి చేతుల్ని అలా వదిలివేస్తే అవి వంగివుండి గట్టిపడి పోతాయి. ఇలా బిగిసుకపోకుండా నివారించవచ్చు. కొంత మంది రోగులు వారి వారి పనులను బాగా వదులుకుంటారు. కారణమేమంటే వారి చేతులు మామూలుగా వుండవు: లేదా బలహీనతగా భావిస్తారు. ఇట్టి వికృత స్థితులలో చేతులను ఉపయోగించకుండా వదిలివేస్తారు. చేతులను రోజూ ఉపయోగించకపోతే చేతి వ్రేళ్ల కీళ్ళ నాటి యొక్క మృదుత్వాన్ని కోల్పోతాయి. మరియు బిగుసుకపోతాయి. ఇట్టి వారు ప్రతి రోజు చేతులకు తగిన వ్యాయామం చేయవలెను. దీనికోసరం ప్రతి రోజు వైద్యశాలకు పోనవసరం లేదు. వేరుశనగనూనె కాని కొబ్బరి నూనెను గాని చేతులకు 5 నిమిషాలు రుద్ది వ్రేళ్లను మెల్లగా లాగి నిటారుగా వుంచాలి తర్వాత చేతి కను పుల సాయంతో వ్రేళ్లను కదిలించి అభ్యాసము చేయాలి. ఇలా చేస్తే వ్రేళ్ళు బిగుసుకు పోకుండా నివారించవచ్చు. తర్వాత శస్త్ర చికిత్స సులభము.

పాదాలమీద శ్రద్ధవహించుట

మానవునికి చేతులెంతముఖ్యమోపాదాలు కూడా అలాగే చాలాముఖ్యం. ప్రకృతి సిద్ధంగా పాదాలు మనశరీరంయొక్క బరువును మోయుటకు సృష్టింపబడినవి కావున పాదంయొక్క చర్మం దృఢంగాను, రబ్బరులా కొంచెం సాగేదిగాను, గట్టిగాను, బరువును మోయుటకు అనువుగానూ వుండును. కుష్ఠువునందు పాదాలకు నరవవాలమ్యోనరాలకు ఈజబ్బుసోకుటవలన ఈరోగులు బాధ, వత్తిడి, వేడి చల్లదనము మొదలగు వాటిని తెలిసికొనే శక్తినికోల్పోతారు. మామూలుగా నడక లేక పరిగెత్తడంలలో కలిగే ఒత్తిడిని భరించి ఏదైనా పాదాలకు దెబ్బతగిలినయెడల తగిన విశ్రాంతినిస్తాము. కాని స్పర్శజ్ఞానాన్ని కోల్పోయిన ఈ రోగులు వారిపాదాలకు దెబ్బతగిలిన, ముళ్లు గుచ్చుకొన్న, బొబ్బలువచ్చిన, లేక ఏదైనా సూదిగా వుండురాయి పాదానికిగుచ్చుకొన్న లేక గాజుముక్కలు గుచ్చుకొన్న వేసవికాలమందు కాలే రోడ్లమీదనడచినను బాధ వారిపాదాలకు విశ్రాంతినివ్వరు. సరిగ్గా అలాగే నడుస్తుంటారు. వారికి తెలియదు కనుక, అంతేకాకుండాపాదాలకు స్పర్శ లేనందున వారు నడిచే టప్పుడు పాదాల ఎంతశక్తి నుపయోగించి అడుగుడిసి అడుగు వేయాలో వీరు గ్రహించక ఒక వస్తువునిసిరి వేసినట్లు వారి పాదాలతో పెద్దపెద్ద అంగలతో నడుస్తారు. అప్పుడు పాదాలకే, భూమిమీద జరిగిన వొత్తుకలుగు యాంత్రిక బలముహెచ్చి పాదాలలోని లోపలి చిన్నచిన్న కణాలు లేక చిన్నచిన్నరక్తనాళాలు నశిస్తాయి తరువాత అవి వుండు రూపంలో బయటికి వస్తాయి. ఈవిధంగా కలుగు పుండ్లను ట్రాఫిక్ అల్సర్ అంటారు. కాని నొప్పితెలియనికారణంగా పాదాంలోని పుండ్లను లెక్క చేయకుండా అలాగే నడుస్తుంటారు. అలా నడిచినయెడల పుండుమానడం చాలాకష్టం ఈ లోపల అవి కృశిస్తు పాదంలోని లోపలి భాగాలకుకూడా వ్యాపిసుంది. ఆ తర్వాత ఆ వుండు ఏదోవిధంగా నయమయినా అది ఒక గట్టిమచ్చతో మానిపోవును. ఈ మచ్చపై నుండు చర్మము సులభముగా అనారోగ్యంగాను వుండును నడుచునపుడు పదు గెత్తినపుడు శరీరంయొక్క బరువును మోయుటకు అనుకూలంగా వుండక పాదం క్రింద అది ఒకరాయివలెనుండి మరలా పాదంలో పుండు అయ్యేందుకు కారణభూతం అవుతుంది. ఆ మచ్చ ఏర్పడకముందు సునాయసంగా 10 మైళ్ళవరకు నడవగలిగిన పాదాలు మచ్చ ఏర్పడ్డతర్వాత2లేక 3 మైళ్ళు నడవగానే ఆ మచ్చపైన క్రొత్తగా ఏర్పడ్డఅనారోగ్యకరమయిన పలుచటి చర్మం పగిలి చిట్లిపోయి వేరొకక్రొత్తపుండు ఏర్పడును. ఈ సారి ఏర్పడిన పుండు మొదటి దానికన్నా లోతుగాపోయి ఎముకలకుకూడా ప్రాకవచ్చును. ఆవిధంగా పాదంలోని కొంతభాగాన్ని నాశనం చేస్తాయి. ఇప్పుడు ఒక ముఖ్యవిషయం ఏమంటే మానవుని పాదంలోని పూర్తిభాగం భూమిమీద మోపడు. పాదంలోని లోపలిభాగాలు ఎత్తుగావుండి భూమిని తాకదు. కావున పాదంలో 3/4వంతు భాగం మాత్రమే భూమిని తాకుతూ శరీరంయొక్క బరువును మోయును. రెండవసారి ఏర్పడిన పుండు మానగానే మొదటిసారి పాదంలోని బరువు మోయుభాగం యొక్క వైశాల్యం తగ్గిపోవును. అనగా వుదాహరణకు ఒక మనిషి 100పౌండ్లబరువు కలిగియున్న యెడల పాదంలోని బరువును మోయు స్థలం 10 చ. అంగుళాలు కలిగియున్న యెడల ఒక్కొక్క చ. అంగుళపుచర్మం 10 పౌనుల బరువును మోయువలసి వస్తుంది. కాని పుండుపైన చెప్పిన విధంగా కుష్టురోగుల పాదాలందు ఏర్పడి ప్రతిసారి అవి మానేటప్పుడు పాదంలోని బరువు మోయుస్థలం వైశాల్యం తగ్గినపుడు తక్కువగానున్న బరువు మోయు చర్మం మీద అధికంగా బరువుపడి మరలా పుండు అయ్యేందుకు వీలు ఏర్పడుతుంది.

కావున మొట్టమొదటి పుండుకే తగిన చికిత్స తీసుకోకపోతే పాదంలో మరలామరలా పుండ్లుఏర్పడి పాదాలు నడకకు వుపయోగపడనివిగా మారి కొన్ని కొన్ని సమయాల్లో పాదంలోని చిన్న చిన్న ఎముకలుకూడా కృశించి రాలిపోవును. ఈవిధంగా ఈ సూత్రాలను మంచిగా అర్థంచేసుకుంటే పాదాలయొక్క సక్రమమైన వుపయోగాన్ని గూర్చి శ్రద్ధవహిస్తారు.

కావున కుష్ఠురోగి ఎప్పుడైతే మొదట కాలిలో పుండువచ్చిన యెడల వెంటనే విశ్రాంతిగా వుంచుకోవాలి. క్రమంగా కట్టుకట్టవలెను. తగిన వైద్యసలహా తీసికున్నట్లయిన ఆ పుండు వీలయునంత చిన్న మచ్చ ఏర్పడి వెంటనే నయమవుతుంది. వెంటనే మంచి పాదరక్షలు వాడవలెను. రోగి నడిచే దూరాన్ని వీలైనంత పరిమితం చేయడం చాలా అవసరం. పాదాలు రెండువమ్ము కురాకుండా పాదాలను పేకాలు. సూదిగావుండు రాళ్ళు గాజుపెంకులు మొదలగువాటి నుండి ప్రమాదం రాకుండా హాయిగా జీవింతవచ్చు. ఇకపోతే స్పర్శజ్ఞానాన్ని కోల్పోయిన పాదాలకు ఒక ప్రత్యేకమైన పాదరక్షలు అవసరం అనియూ పాదాల స్వరూపాన్నిబట్టి లేక ఏదైనా వికారత్వం వున్నయెడల దానికి తగినట్లుగా పాదరక్షల్ని చేయించుకోవాలి. ప్రస్తుతం ఎస్. సి. ఆర్. తో పాదరక్షల్ని చేస్తున్నారు. ఇందుముఖ్యంగా పాదరక్షలకు సరిపడైన మేకులు వాడకుండా చేయాలి.

స్పర్శజ్ఞానాన్ని పాదాలలో కోల్పోయినవారు చిన్నచిన్న అడుగులతో తక్కువదూరం తగిన పాదరక్షలతో నడుస్తూ ప్రతిరోజూ తమ పాదాల్ని పరీక్షిస్తూ ఒకవేళ ఏమాత్రం చిన్న దెబ్బ తగిలినా పాదాలకు విశ్రాంతిని ఇస్తూంటే వారు జీవితాంతం హాయిగా కాలం వెళ్ళబుచ్చవచ్చు.

వాడిన పూల తీగె

(8వ పేజీ తరువాయి)

కుర్చిపుడు పూర్ణారోగ్యం పొందావు. అందుకే ఈనాడు చెప్తున్నాను: నేను వివాహితుడిని: పవిత్రమైన కర్తవ్యంతో. ఇంకా నిజం చెప్పాలంటే, నీమీద కలిగిన ఒక ప్రత్యేక అభిమానంతో నిన్ను ప్రేమగాచూసుకున్నాను

పార్వతి: నా పాప కాంతికి ఏదైనా జబ్బుచేస్తే, నేనింతే బాధపడేవాడిని

పార్వతీ! నిన్ను చూస్తుంటే, నాపాపే ఎదిగిన పార్వతిలా భావించేది. నువ్వు జీవితంలో సుఖపడాలని, కలకాలం ఆరోగ్యంతో సుఖంగా బ్రతకాలని ఆశిస్తాను: నీజీవితంలో నానుండి ఏసహాయం కావాల్సినా నేను సిద్ధంగా వుంటాను. ఆ సంగతి మరచిపోకు

పార్వతి: చీకట్లో, బరువుగా ఎక్కింది డాక్టర్ కంఠస్వరం:

"చీకటి పడింది: వస్తాను: లేచి నిలబడ్డ పార్వతినిచూసి" "అదేమిటి? ఈరోజునా ఇంట్లో భోజనం అని చెప్పానా?" "అన్నాడు మధు "లేదు డాక్టర్: నేనుండలేను: సెలవ్: వస్తాను!" నమస్కరించి వెళ్ళిపోయింది పార్వతి. ఆమెవర్యకు వినుటోతూ, చీకట్లో దూరంగా నడచి పోతున్నా ఆమెనుచూస్తూ ఎంతోసేపు నిలబడి పోయాడు డాక్టర్ మధు

మర్నాడు శానిటోరియమ్‌లో అడుగు పెట్టిన డాక్టర్‌కి, పార్వతి లేని బెడ్ ఖాళీగా, ఎంతో బాధను కల్గించింది ఆరాత్రి ఎదురుచూస్తుండు మధు తన డైరీలో ఇలా రాసుకున్నాడు---

గాలివీచి ఒక పూలతీగ కూలి వాడిపోతుంటే నిలబెట్టిస్వస్థచేసి పెంచాను. కానీ పూలుపూచేవేళకి తీగ వాడిపోయింది.

విజ్ఞాన విశేషాలు

ఆటగాళ్ల దెబ్బలు మాన్పే 'శీతకట్టు'

ఆటలాడేటప్పుడు క్రీడాకారులకు అందరు దెబ్బలు తగులుతుంటాయి. ఈ దెబ్బలు, గాయాలు కాకుండా చేయటం క్షణంలో నొప్పి పోగొట్టటం ఎట్లా? ప్రిన్స్‌టన్ (న్యూజెర్సీ)లోని క్రియో మెడ్ డివైసెస్ ఇన్‌కార్పొరేటెడ్ అనే సంస్థ ఇందుకోసం ఒక క్రొత్త చికిత్సను రూపొందించింది. దీన్ని 'క్రియోపాగ్' చికిత్స అంటారు. దెబ్బతగిలినచోట 'శీతకట్టు' (కోల్డు కంప్రెస్) కడతారు. ఈ కట్టు వెంటనే నొప్పి తగ్గిస్తుంది. గాయం మాన్పుతుంది. ఈ శీతకట్టు 36 డిగ్రీల పారెన్‌హైట్ ఉష్ణోగ్రతలో కడతారు, ఇందువల్ల మంచుకొరకుడు ప్రమాదం ఉండదు.

ఈ శీతకట్టు ఉష్ణోగ్రతను నాడీలలో తగినంత పీడనంక్రింద ఉంచుతారు. ఈ చికిత్స ఒత్తిడివల్ల దెబ్బ తగిలినచోట బావురాడు గాయం ఏర్పడదు. పోర్టబుల్‌కిట్‌లో దీన్ని సరఫరా చేసారు. ఆటలలో ఫ్యాక్టరీలలో తగిలే దెబ్బల ప్రథమ చికిత్సకు ఈ శీతకటు బాగా ఉపయోగపడుతుంది.

కరెంటు తీగెలు

అగ్నిప్రమాదాలలో కరెంటుతీగెలు కాలిపోకుండాచేసే ఒక కొత్తరకం పూతను అమెరికాలో కనిపెట్టారు. దీనిపేరు "ఫైర్-ఫ్లెక్స్" దీనికి వేడి తగిలితే ఇది విస్తరణచెంది ఉబ్బుతుంది. అందువల్ల లోపలి తీగెకు వేడితగలదు పెట్రోలు తగలబడినట్లయితే అక్కడి తీగెలు అరనిముషంలోనే పూర్తిగా కాలిపోతాయి కాని తీగెలకు 'ఫైర్-ఫ్లెక్స్' తొడిగినట్లయితే మూడు నాలుగు నిముషాలవరకు ఎలాంటి ప్రమాదం ఉండదు ఇలాంటి ప్రమాదాలలో 1600 మొదలు 2300 పారెన్‌హైట్ డిగ్రీలవరకు వేడిజనించినా ఈ తొడుగు కాపాడగలదు.

"ఫైర్-ఫ్లెక్స్"ను రకరకాల కంబస్టిబుల్ పదార్థాలకు చుట్టవచ్చు.

రంగుల కాంబినేషన్ తెలిపే సాధనం

అద్దకం పనిచేసే వారికి రంగుల కాంబినేషన్ గురించి సరైన సూచనలు చేయగల ఒక సరికొత్త ఎలక్ట్రానిక్ సాధనాన్ని అమెరికాలో తయారుచేసి అమ్ముతున్నారు. దీని పేరు 'ఫోటో మేచ్' తేలికరంగుల ముదురు రంగుల కాంబినేషన్లను కూడా ఇది తెలుపగలదు. న్యూయార్కులోని ఫోటోమేకర్ కార్పొరేషన్ అనేసంస్థ దీనిని తయారు చేసింది.

రంగుల కాంబినేషన్ తప్పు అయితే ఒక ఎర్రదీపం వెలుగుతుంది సరిపోతే పచ్చలైట్ వెలుగుతుంది. ఆ విధంగా ఇది ఏయేరంగుల కాంబినేషన్ సరిగా ఉంటుందో తెలుపగలదు అద్దకంలో పొరపాట్లు నష్టాలు జరుగకుండా ఖాతాదార్లనుంచి ఫిర్యాదులు రాకుండా అద్దకాలు వేయటంలో ఇది తోడ్పడుతుంది.

మరనిచ్చెన

ఎత్తయిన భవనాలలో మరామ్మతు పనులు చేయటానికి ఇకముందు మామూలు నిచ్చెనలు సారకట్టు (స్కెఫోల్డింగ్) వంటివాటి అవసరం ఉండదు ఇందుకోసం "సిజర్స్ మ్యాన్ లిఫ్టు"అనే ఒక కొత్తరకం మరనిచ్చెన తయారు చేశారు 36 అడుగుల ఎత్తువరకు దీన్ని ఉపయోగించవచ్చు ఒకే విడత పలువురు పనివాళ్ళను ఒకటన్నుదాకా సామాన్లను ఇది పైకి ఎత్తగలదు.

ఒక చిన్న మోటారు సహాయంతో ఇదిపనిచేస్తుంది. పెట్రోలు, డీజిల్ ద్రవవాయువు బ్యాటరీవంటి దేనితోనైనా ఈ మోటారు పనిచేస్తుంది ఈ నిచ్చెన ప్లాట్‌ఫారంని ఒక్క మనిషే పనిచేయించవచ్చు పైకి తేవటం క్రిందికి దింపటం వెనక్కు ముందుకు ప్రక్కలకి నడపటం కోరిన విధంగా దీన్ని పనిచేయించవచ్చు ఇంట్లో బయటా కూడా ఇది పనిచేస్తుంది. ఎక్కడికికావలిసితే అక్కడికి తీసుకపోవచ్చు.

కొత్త ప్లాస్టిక్ సర్జరీ

దేహంలోని కండరాలు, బయటినుంచి ప్రవేశపెట్టే కొత్తకండరాలను ఎదిరించి పోరాడే లక్షణమే అంగాల మార్పిడి చేసే శస్త్రచికిత్సకు అవరోధం అవుతున్నది క్రిములను నిరోధించినట్లే దేహం ఈ కొత్త కండర సముదాయాన్ని కూడా ప్రతిఘటించి తిరస్కరిస్తుంది. చర్మాన్ని అతికించే శస్త్ర చికిత్స (ప్లాస్టిక్ సర్జరీ)కు ఇప్పుడు ఈ అవరోధం లేకుండా చేసే పద్ధతిని వాషింగ్టన్‌లోని జార్జిటౌన్ యూనివర్సిటీ పరిశోధకులు కనుగొన్నారు. మొదట దానంచేసే వ్యక్తి చర్మాన్ని నాలుగునుంచి ఆరువారాల వరకు టిష్యూకల్చర్‌లో ఉంచుతారు. అటుతరువాత రోగి చర్మంమీద దీనిని అతికిస్తారు. ఈ పద్ధతి ప్రకారం చేసినప్పుడు పైన పేర్కొన్న అవరోధం తొలగి శస్త్రచికిత్స విజయవంతమైంది.

ఒక జాతి జీవకణాలనుంచి వేరొక జీవకణాలను కూడా ప్రవేశపెట్టటంలో ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా చేయగలిగారు. డాక్టర్ విలియమ్‌టి సమర్లిన్ ఉదాహరణకు పంది చర్మాన్ని గినిపిగ్ చర్మాన్ని, మనిషి చర్మాన్ని ఎలుకలకు అతికించగలిగారట ఎలుకల దేహాలపైనా కూడ ఈ కొత్త పద్ధతి ప్రయోగించి డాక్టర్ సమర్లిన్ పరిశోధనలు కొనసాగిస్తున్నారు. అయితే ఈ పద్ధతి ద్వారా మానవదేహాలలోని అంగాలపైన కూడా ప్రయోగాలను చేసేముందు ఇంకా చాలా పరిశోధనలకు జరుపవలసి ఉన్నది.

బరువెక్కడంవల్ల స్త్రీలకు నష్టాలు

అతిస్థూల కాయులైన స్త్రీలకు వారి పెరిగిపోతున్న శరీరమే అనారోగ్యానికి ముఖ్యకారణం శరీరమే తగ్గించుకోటానికి ఇప్పుడు స్త్రీలు శస్త్రచికిత్స చేయించుకుంటున్నారు. ఇట్లా శస్త్ర చికిత్స చేయించుకొని ఆరోగ్యవంతులైన ఆడవారి ఆహారపు అలవాట్లు, తిండి అభిరుచులు పూర్తిగా మారిపోయాయట.

ఈ విధంగా ఆపరేషన్ చేయించు కొన్న స్త్రీలు తక్కువగా ఆహారం సేవిస్తున్నారని లాస్‌ఏంజెలెస్ (కాలిఫోర్నియా) హార్బర్ జనరల్ ఆస్పత్రిలోని ఒక వైద్యబృందంవారు తమ నివేదికలో పేర్కొన్నారు వారికి తీపి పిండి పదార్థాలమీద సోడా పాప్ వంటి పానీయాలమీద ఇదివరకుండే మక్కువపోయి ఇప్పుడు వాటిపై విముఖత కలిగిందట వీటికి బదులుగా క్రొవ్వు పదార్థాలు తక్కువగా ఉండే పండ్లు, పచ్చళ్లు వీటిమీద మోజు చూపిస్తున్నారు.

320పౌన్లనుంచి బరువుగల 18 నుండి 25సంవత్సరాలమధ్య వయసుగల స్త్రీలపై జరిపిన శస్త్రచికిత్సల ద్వారా ఈ ఫలితాలు లభించాయి ఈ శస్త్రచికిత్స అనంతరం తిన్నతిండి అంతా దేహంలో ఇమడదు క్రొవ్వుగా మారదు శస్త్రచికిత్స చేయించుకొన్న ఒక సంవత్సరం తరువాత వీరు తమ వెనుకటి బరువులో సగానికి తగ్గిపోయారట.

శేషప్రశ్న?

"ఎందుకు విలపిస్తున్నావు?"
అన్నాడతడు.
"నాకర్థంకాని ప్రశ్నలున్నావా?"
అడాబులాంటి ప్రశ్న వేసింది
ఆవరాలు.
"బాసు.. నీ దసుకట్టు తడుస్తోంది"
"అయితే నీకు కనిపించేది కన్నీళ్ల కాపన్నమాట!"
"నీవెలా అనుకున్నా తప్పులేదు" అంది
జీర కంఠంతోటగా.
"తప్పంటే ఏమో చెప్పగలవా?"
పేలవంగా నవ్విందామె.
"చిక్కుప్రశ్న వేయకు..
చికాకు వరకు
సుఖంవిడిచి - మంచి అనే
పిప్పర మెంటు చప్పరించలేను"
అన్నాడు సర్వగర్వంగా.
"అందుకే కన్నీటితో అగ్నిని
చల్లార్చాలనే
యత్నం మానేసా..
లోచనాలు నేత్రం సహకరించవని
ఈ రాత్రి కడతేర్చి..
నిన్ను యంత్రంలా దరిస్తాను.
కాళ్ళాయునిలా శక్తి కాను.
కాలం కాలరాచిన కలికిని."

వి. జగన్మోహనరావు

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా

(1956 సంవత్సరపు కంపెనీల చట్టం ప్రకారం స్థాపింపబడినది)
డివిజనల్ కార్యాలయము/బి. హెచ్. ఓ. యూనిట్

శ్రీ బి. పూర్ణకుమార్ జాసి. కేరాఫ్ శ్రీమతి ఎన్. అన్నపూర్ణ, 6-3-596/27 వెంకటరమణా కాలనీ హైదరాబాదు-500004 గారి జీవితంపై ఎల్.ఐ.సి. చే ఇవ్వబడిన జీవితబీమా పాలసీ నెం. 38007694 పోయినదని మాకు తెలియవచ్చినది. ఈ తేదీనుండి ఒకనెలలోగా ఆక్షేపణలేమీ మాకు చేరని పక్షంలో డూప్లికేట్ పాలసీ ఇవ్వబడును.

సం/- కె.వి.శా. శాస్త్రి
సీనియర్ డివిజనల్ మేనేజరు

ప్రదేశం: హైదరాబాదు
తేది: 10-5-76

అపూర్వ అవకాశం

నగరానికి 12 మైళ్ళ దూరంలో నాగార్జున సాగర్ రోడ్ పై సుమారు 12 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మబడును.
సంప్రదించవలెను.
ఫోను: 41249



ఏజంటుల కావలెను

నిస్తరింపబడుతున్న "పోద్దార్" వారి 100% వాటర్‌ప్రూఫ్ టార్పాలిన్లను ... లేక కమీషన్, స్కూటర్ మరియు ఇతరలోనసలపై విక్రయించుటకు ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులో దరఖాస్తుచేయండి.
పోద్దార్ సన్స్
పోస్టుబ్యాగ్ 5058
బొంబాయి-400009.
(ఆర్-6944)

2 రోజులపాటు
గొప్ప వేలం అవకాశం
ఆదివారం 16-5-76
ఉదయం 10 గంటలు
సోమవారం 17-5-76
ఉదయం 11 గంటలు

బాండిచెయిర్స్, మార్బుల్ మరియు సింగాణి ప్రతిమలు, రష్యన్ బాకెట్లు మరియు కాశ్మీర్ పర్నిచరు మొదలగు వంటి వివిధ రకాలుగా ఉపయోగించే అపూర్వమైన గృహోపకరణ వస్తువులు.

గొప్ప అవకాశం!
మదీనా ఆక్షన్ హాల్
మదీనా బిల్డింగ్ లోపల పత్తర్‌గట్టి, హైదరాబాదు. పోను నెం. 43977
ప్రొప్రయిటర్:
మహమ్మద్ మహబూబ్ అండ్ సన్స్
(Khan & Sons)

పూర్తి ఆరోగ్యం పొందండి

అత్యంతాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును. నరముల బలహీనతకు వెంటనే ప్రఖ్యాతి గాంచిన డా. రాజా ఎం.బి. ను సంప్రదించి కొత్త జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి. అర్జంటు కేసుల విషయంలో 12 గంటల సమయం వేళలు ఉ॥ 9-00 నుండి రా॥ 9-30

రాజా డిస్పెన్సరీ
స్టేషన్ రోడ్, కాచిగూడ, (సబాతో టాకీసు ఎదుట) హైదరాబాదు-27 ఫోన్: 52513

ఉచితం! ఉచితం! ఉచితం!
తెల్ల మచ్చలు

మా ప్రముఖ ఆయుర్వేదిక్ మందు "దాగాక్రూ" మూలంగా తెల్లమచ్చలను నయం చేయండి. మరియు ఒక వారం లోగా ... తెలియజేయండి ఉచితంగా పొందండి: పూర్తి వివరాలను వ్రాయండి. ప్రచారానికి ఒక ... ఉచితంగా ఇవ్వబడును.
RAM PHARMACY
(P.O.) Katri Sarai (Gaya)
(R-6935)

పూర్తి ఆరోగ్యాన్ని పొందండి



అత్యంతాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును. నరముల బలహీనతకు ప్రఖ్యాతిగాంచిన డా. (నిపుణులు) ను సంప్రదించి కొత్త జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి. కలుసుకొను సమయము: ఉ॥ 9-00 గం॥ నుండి 1-00 వరకు సా॥ 5-00 గం॥ నుండి 8-00 వరకు
రాయల్ డిస్పెన్సరీ
... ఆదివారమురోజు పనిచేయును

పురుషులకు బలహీనత, పెండ్లికిముందు లేక పెండ్లి తర్వాత మీకు సంభవించిన నరముల బలహీనత లేక ... గురించి శ్రీ డా॥ దేశ్ ముఖ్ తో సంప్రదించండి.

ఎలక్ట్రిక్ ... సమయం ఉదయం 9.00 నుండి 1.00 వరకు సాయంత్రం 4.00 నుండి 8.30 గంటల వరకు.
రూప్ క్లినిక్

[illegible]

చంటిపిల్లలకు ... జీర్ణశక్తికి ... అజీర్ణము ... విరేచనాలు వంటివానిని ... మందు అన్ని షాపులలో దొరుకును. వెల 0.45 పైసలు.

కావలెను

ఎలక్ట్రికల్ మోటార్లు మరియు పంపుసెట్ల ఎస్టిమేట్స్, మెయింటెనెన్స్ మరియు రిపేర్లలో అనుభవంగల ఎలక్ట్రీషియన్లు/మెకానిక్‌లు కావలెను. పూర్తి వివరాలతో పోస్టుబాక్సు నెం. 1510, సికింద్రాబాదు-500003కు ... వ్రాయాలి.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్తప్రయోగం, అంగము చిన్నదై అనవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము(బుడ్డు), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా రండి.
డా॥ దేవర, ఫోన్ 551, గుడివాడ, తెనాలి. మద్రాసు-17.

శుద్ధమైన, గ్యారంటీ అయిన లంగర్ బ్రాండ్ అగ్‌మార్క్
మిర్చి మరియు మసాలాలు
భారత ప్రభుత్వం వారి గ్యారంటీ సీల్ కలది
ఆనంద్‌జీ జీవరాజ్ షా
■ ఉస్మాన్ గంజ్, హైదరాబాద్.
■ దేనా బ్యాంక్ బిల్డ్., మోండా, సికింద్రాబాద్.
ఫోన్: 41213 ■ గ్రామ్: LANGAR